

కళాకారుల ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

మాదాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం మాదాపూర్ శిల్పారామంలో నిర్వహించిన కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. బెంగళూరుకు చెందిన భరతనాట్య కళాకారిని పార్వతీబాలకృష్ణన్ తన ప్రదర్శనలో భాగంగా తోడయా మంగళం, శ్రీ నగరలహరి, అన్నమాచార్య కీర్తన, జావళి, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నగరానికి చెందిన ప్రముఖ కూచిపూడి నాట్య గురువు క్రాంతి కిరణ్ శిష్యబృందం కూచిపూడి ప్రదర్శనలో భాగంగా వినాయకకౌతం, జతిస్వరం, మూషిక వాహన, రామ కోదండరామా, పుష్పాంజలి, జయలక్ష్మి, దశవతారాలు, జయజయ రామనాథ, థిల్లాన అంశాలపై చక్కటి ప్రదర్శనతో సందర్శకులను మంత్ర ముగ్ధులను చేశారు.

మహావీరుడి బోధనలను స్ఫూర్తిగా తీసుకోవాలి

అఫ్జల్‌గంజ్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పంచసూత్రాలను పాటించడం ద్వారానే మానవుడు మోక్షాన్ని పొందగలుగుతాడని సూచించిన మహావీరు భగవాన్ అని.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో జైన్‌సేవా సంఘ్ ఆధ్వర్యంలో మహావీర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, టీపీసీసీ కార్యదర్శి మనీలాల్ షా, మోతీలాల్ భగత్ హాజరై భగవాన్ మహావీర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహావీరు సూచనలు, బోధనలు ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో జైన్ సేవా సంఘ్ అధ్యక్షుడు యోగేష్ సింఘీ, మైనార్టీ కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా, అశోక్‌జైన్, సురేశ్ సురానా పాల్గొన్నారు.

మిద్దెతోటలపై అవగాహన

ఖైరతాబాద్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల పైకప్పుల్లో, ఖాళీగా ఉన్న స్థలాల్లో మొక్కలను పెంచి పూలు, పండ్లు, కురగాయలను స్వయంగా పండించుకోవచ్చని చాలా మందిలో అవగాహన పెరిగిందని రైతునేస్తం ఫౌండేషన్ ఛైర్మన్ పద్మశ్రీ యడ్లపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం చింతల బస్తీలోని రైతునేస్తం కార్యాలయం వద్ద రైతునేస్తం ఫౌండేషన్, కర్షక సేవా కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో నగరవాసులకు మిద్దె తోటల ఏర్పాటు, నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. మిద్దెతోటల నిపుణురాలు జయలక్ష్మి అవగాహన కల్పించి ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తోట నిర్వహణపై మెళకువలను వివరించారు. వేసవిలో మిద్దె తోటలు నిలవాలంటే షేడ్ నెట్ వేయడం అవసరమని ఆమె తెలిపారు. సదస్సులో పాల్గొన్న వారందరికీ ఉచితంగా విత్తనాలు, గోకృపామృతం అందజేశారు.

భవనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): భవనంపైన పనిచేస్తూ అదుపు తప్పి కిందపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన దిల్లేశ్వర్ అలియాస్ కాళిదాసు రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటూ కూలి పని చేసేవాడు. ఇతడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆదివారం ఉదయం సంజయ్‌నగర్ బీస్తీలోని రాజస్థాన్ ప్రాంతానికి చెందిన రాజబాబు ఇంటివద్ద పని ఉండటంతో ఉదయమే పనికి వెళ్లాడు. ఆ భవనం నాల్గోవ అంతస్తులో పని చేస్తుండగా ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అదుపుతప్పి పైనుంచి కిందపడ్డాడు. మధ్యలో ఉన్న విద్యుత్ తీగలపై పడి రోడ్డు మీద పడటంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

విడాకులిచ్చి.. కాపురానికి రమ్మని బెదిరిస్తున్నాడు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుని రెండేళ్లలోనే విడాకులు తీసుకుని తర్వాత కాపురానికి రమ్మని వేధించటమే కాకుండా యాసిడ్ పోస్తానని బెదిరించిన ప్రబుద్ధుడిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడ సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన వి.దుర్గకు అదే ప్రాంతానికి చెందిన వై.శివకుమార్‌తో 2019 నవంబరులో వివాహం జరిగింది. పెళ్లి అయిన కొది కాలం నుంచి అత్తమామలు, భర్త వేధింపులకు గురిచేయటంతో వీరు 2021లో కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నారు. సంవత్సరం తరువాత దుర్గను కాపురానికి రమ్మని వేధిస్తున్నాడు. ఆమె ఒప్పుకోకపోవటంతో చంపేస్తానని బెదిరిస్తున్నాడు. ఈ నెల 20వ తేదీ అర్ధ రాత్రి 2 గంటల సమయంలో యాసిడ్ బాటిల్‌తో వచ్చి తలుపు కొట్టాడు. తలుపు తీసిన తరువాత దుర్గను రమ్మని పిలిచాడు. అర్ధరాత్రి మేము పంపము అని మామ అడ్డు చెప్పటంతో ఆగ్రహించి యాసిడ్ పోసి చంపుతానని బెదిరించి యాసిడ్ పోయటానికి సిద్ధమయ్యాడు. ఇంతలో వారి బంధువు ప్రవీణ్ వచ్చి యాసిడ్ బాటిల్ తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పార్కింగ్ విషయంలో ఘర్షణ.. పరస్పర ఫిర్యాదు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): వాహనాల పార్కింగ్ విషయంలో ఘర్షణ జరిగి ఒకే కుటుంబానికి చెందిన వారంత ఓ వ్యక్తిపై దాడికి పాల్పడిన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సీహెచ్ ఓంకార్ అనేవ్యక్తి ప్రవేట్ ఉద్యోగం చేస్తూ యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు సమీపంలో నివాసం ఉంటున్నాడు. శనివారం రాత్రి దస్తగిరి అతని కుటుంబ సభ్యులు వాహనాలు సరిగ్గా పార్క్ చేయకుండా అడ్డదిడ్డంగా పెట్టారు. ఈ విషయాన్ని ఓంకార్ మందలించగా దస్తగిరి కుటుంబ సభ్యులు అసభ్య పదజాలంతో తిడుతూ గొడవపడి ఓంకార్‌పై దౌర్జన్యానికి దిగారు. దస్తగిరి ఇంట్లోకి వెళ్లటానికి దారి లేకుండా వాహనాలు పెడితే సర్దుతున్నానని ఓంకార్ వచ్చి గొడవపడి దాడికి దిగాడని దస్తగిరి ఓంకార్‌పై ఫిర్యాదు చేశాడు. పోలీసులు ఇరువర్గాల ఫిర్యాదులు తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి ముందు పార్క్ చేసిన వాహనం మాయం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్క్ చేసిన వాహనం మాయమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వెంగళరావునగర్ ప్రాంతానికి చెందిన బి.నారాయణ ఈ నెల 17న తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు పార్క్ చేసి బయటకు వెళ్లాడు. మరుసటి రోజు వచ్చి చూడగా తన వాహనం కనిపించలేదు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యం

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన మహిళ అదృశ్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... రహ్మత్‌నగర్‌లో బి.రాజ్‌కుమార్, రేఖా దంపతులు ఏడేళ్లగా నివాసం ఉంటున్నారు. ఈ నెల 20వ తేదీ ఉదయం 9.30 గంటలకు రేఖ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో రాజశేఖర్ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

మధురానగర్‌లో వ్యక్తి...

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్.జగన్ సుభద్ర దంపతులు 13 ఏళ్లుగా యూసుఫ్‌గూడ సాయిబాబా దేవాలయం సమీపంలో నివాసం ఉంటున్నారు. గత నెల 24వ తేదీ జగన్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సుభద్ర ఎంత వెతికినా ఫలితం లేకపోవటంతో ఆదివారం మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మియాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): అతివేగంతో వచ్చిన కారు ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూకట్‌పల్లి ఎల్లమ్మబండ ప్రాంతానికి చెందిన రమేష్‌కామ్లే(53) దినసరి కార్మికుడు. ఆదివారం మియాపూర్ మెట్రోస్టేషన్ కల్వరి టెంపుల్ వద్ద రోడ్డు దాటుతుండగా అతడిని సుంకర సురేష్ అనే వ్యక్తి వేగంగా కారు నడుపుతూ ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదు

- కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నాగేందర్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్

బౌద్ధనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. శనివారం రాత్రి నామాలగుండు సెవెన్‌హిల్స్ కన్వెన్షన్‌లో జరిగిన ఎన్ఎస్‌యూఐ సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువత కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతోమంది యువకులకు ఉద్యోగాలు ఇచ్చారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. కేంద్రమంత్రి, సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేయటంలో విఫలమయ్యారన్నారు. బీజేపీ మాటలను ప్రజలు నమ్మవద్దని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్‌ను అభ్యర్థిని గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారాల కోసం పాటుపడతామన్నారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నాగేందర్ గెలిస్తే వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ నాయకులకు అధిక సీట్లు ఇప్పిస్తాడన్నారు. మతాల పేరిట బీజేపీ చిచ్చు పెడుతుందని, ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే యువకులకు లక్షల్లో ఉద్యోగాలు వస్తాయన్నారు.

కార్యక్రమంలో ముఖ్యనేతలు విజయారెడ్డి, కోట నీలిమ, సృజన్, నవీన్, స్వామి, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తాడ్‌బండ్ హనుమత్ విజయోత్సవాలు

బోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రసిద్ధిచెందిన సికింద్రాబాద్ తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామి ఆలయంలో మహాకుంభాభిషేక ప్రవక్త హనుమత్ విజయోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మహాకుంభాభిషేకం నూతన ధ్వజప్రతిష్ఠ నూతన ఉత్సవ విగ్రహమూర్తుల పూజలు ఎంతో వైభోవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నూతన ధ్వజస్థంభం వాహన ప్రతిష్ఠ మహాపూర్ణాహూతి, గర్భాలయ విమాన గోపురంనకు మహాకుంభాభిషేకం మహాహారతి అట్టహాసంగా నిర్వహించారు. సాయంత్రం ఆరుగంటలకు పల్లకీసేవను కనులపండువగా నిర్వహించారు. సోమవారం సువర్చల వీరాంజనేయస్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవ నీరాజనం, మంత్రపుష్పం, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. మంగళవారం హనుమజ్జయంతి పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంగళవారం హనుమత్ విజయోత్సవం విశ్వరూప దర్శనముంటుందని, బుధవారం ఈ ఉత్సవాలు ముగిస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి అంబుజ తెలిపారు.



అసోసియేషన్ వాసులతో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి

మైహోం భూజాలో రంజిత్‌రెడ్డి సమావేశం

మాదాపూర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్ డివిజన్ పరిధిలోని మైహోం భూజలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో అల్పాహారం కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ప్రభుత్వం తరుపున అన్ని కాలనీల్లో సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పదేళ్ల బీజేపీ పాలనలో దేశంలో అభివృద్ధి మాటే లేకుండా పోయిందన్నారు. సంక్షేమ పథకాలు కనుమరుగయ్యాయన్నారు. కార్పొరేట్ శక్తుల కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

రౌడీషీటర్ తన్వీర్‌ఖాన్ రిమాండ్



తన్వీర్‌ఖాన్

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌నగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 25 కేసుల్లో ప్రమేయమున్న మహ్మద్ మెహ్రాజ్ ఖాన్ అలియాస్ తన్ను అలియాస్ తన్వీర్‌ఖాన్‌ను మధురానగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడ ప్రాంతానికి చెందిన తన్వీర్‌ఖాన్ గతంలో పలు కేసుల్లో జైలుకు కూడా వెళ్లివచ్చాడు. ఇతనిపై రౌడీషీట్ తెరచి జైలుకు పంపినా ఇతని తీరులో మార్పు రాలేదు. నగర కమిషనరేట్ పరిధిలో 25 కేసుల్లో ఇతని ప్రమేయం ఉంది. ఇటీవల మూడు కేసులు ఇతడిపై నమోదయ్యాయి. ఎల్లారెడ్డిగూడలో తన్నూఖాన్ అతని సహచరులు జాకీ, సలీమ్‌లతో కలిసి ఓ అపార్ట్‌మెంట్‌లోకి వెళ్లి కారిడార్‌లో నుంచి మా ఇంటిపై రాయి వేస్తావా అంటూ కర్ర, కత్తితో దాడి చేశారు. లాక్‌డౌన్ సమయంలో తన్నూఖాన్ అతని సహచరులు తమ ప్రాంతానికి వచ్చిన నలుగురు అపరిచితులపై అకారణంగా దాడిచేసి కొట్టారు. బాధితులు బయపడి పోలీసులకు ఫిర్యాదు కూడా చేయలేదు. వారిని కొట్టిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో మధురానగర్ పోలీసులు అతనిపై స్వయంప్రతిపత్తి కేసు నమోదు చేశారు. అంతే కాకుండా ఎల్లారెడ్డిగూడ ప్రాంతంలో నాలాను ఆక్రమించి ఇనుపషెడ్ వేసి దానిలో మేకలు, కోళ్లు తదితర జంతువులను పెంచాడు. పోకిరీలను పోగుచేసి క్యారమ్ బోర్డులు ఆడిస్తూ చుట్టుపక్కల వారికి అసౌకర్యం కలిగేలా చేశారు. ఈ విషయంపై స్థానికులు సమాచారం మేరకు జీహెచ్ఎంసీ అధికారులు ఆ ప్రాంతాన్ని సందర్శించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన్నూఖాన్‌ను పోలీసులు వెతుకుతున్నారని 20-1-2024 నుంచి పరారీలో ఉన్నాడు. సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్, హుమ్నాబాద్, కర్నూల్, గుంటూరు, విజయవాడ, పూణే తదితర ప్రాంతాలకు మకాం మారుస్తూ తప్పించుకుంటున్నాడు. మధురానగర్ పోలీసులు నిఘా వేసి విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 20న మాదాపూర్‌లో ఉన్నట్లు తెలుసుకుని వలపన్ని అరెస్టు చేసి నిందితుడ్ని 14వ ఏసీఎమ్ఎమ్ మెజిస్ట్రేట్‌కు హాజరు పరచటంతో కోర్టు నిందితుడికి మే 4వ తేదీ వరకు రిమాండ్ విధించింది.

సామాజిక ఉద్యమకారుడు కందుకూరి



కందుకూరి వీరేశలింగానికి నివాళులర్పిస్తున్న దామోదర్, జనార్దనమూర్తి తదితరులు

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సామాజిక ఉద్యమకారుడు కందుకూరి వీరేశలింగం అని పోలీస్‌హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోలేటి దామోదర్‌గుప్తా అన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో కందుకూరి వీరేశలింగం సంస్మరణ సమావేశం గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్‌గుప్తా మాట్లాడుతూ.. వితంతు వివాహాలు జరిపించి మహిళల విద్య కోసం వీరేశలింగం కృషి చేశారని అన్నారు. పత్రికా సంపాదకులుగా, రచయితగా సమాజంలో చైతన్యం కోసం జీవితం అంకితం చేసిన మహనీయుడు అని కొనియాడారు. సాహితీకిరణం సంపాదకుడు పొత్తూరి సుబ్బారావు, బీజేపీ నేత, సామాజిక కార్యకర్త నైషధం సత్యనారాయణ మూర్తి, గానసభ పాలకమండలి సభ్యుడు బండి శ్రీనివాస్ పాల్గొన్నారు.



లలిత గీతాలు ఆలపిస్తున్న గాయకులు

అలరించిన లలితగీతాలు

చిక్కడపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): మనసును హత్తుకునేవి లలితగీతాలని రాష్ట్ర ట్రెజరీస్, అకౌంట్స్ డిప్యూటీ డైరెక్టర్ జి. వసుంధర అన్నారు. నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి త్యాగరాయ గానసభలో ప్రముఖ లలిత సంగీత గాయని ఏపీ సావిత్రి స్మారక లలితగీతాల పోటీల రజతోత్సవ వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ.. లలితగీతాలకు ఆకాశవాణి ప్రాముఖ్యం ఇచ్చిందన్నారు. పాతిక సంవత్సరాలుగా నవ్యనాటక సమితి పోటీలు నిర్వహిస్తూ ఎందరో యువ కళాకారులను ప్రోత్సహిస్తోందని అభినందించారు. సంగీత కళాకారులు తాడేపల్లి లోకనాధశర్మ, ఆనందమోహన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. లలిత గీతాల రచయిత, గాయకుడు కృష్ణమోహన్, గాయని సురేఖ, శశికళాస్వామి, ఆచార్య ఫణీంద్ర, సంస్థ అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నిజాంపేట్, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ నిజాంపేట్ జిల్లా కమిటీ మాజీ జాయింట్ సెక్రటరీ గుండు దుర్గాప్రసాద్, ఎస్సీసెల్ మాజీ అధ్యక్షుడు బచ్చలకూరి వీరయ్య, సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మకాలనీ ఫేజ్-1లో వరసిద్ధివినాయక, రజక సంఘం సభ్యులు ఆదివారం ఆ పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి గెలుపు కోసం కలిసికట్టుగా పని చెయ్యాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో గురుమూర్తి, అప్పారావు, శ్రీనివాసులు, అడ్డాల అప్పారావు, వెంకన్న, అడవి వెంకన్న, సూరిబాబు, సురేష్ పాల్గొన్నారు.



యూసుఫ్‌గూడ డివిజన్‌లో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా జీప్ యాత్ర నిర్వహిస్తు కృష్ణానగర్‌లో జైనుల ఆరాధ్య దైవం మహావీర్ జయంతి వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పద్మ వీరపనేని, జూటూరు కీర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

-యూసుఫ్‌గూడ, ఆంధ్రజ్యోతి



అవగాహన కార్యక్రమంలో వైద్యులు, పార్కిన్సన్స్ బాధితులు

సరైన వైద్యంతో పార్కిన్సన్స్‌ను జయించవచ్చు

బంజారాహిల్స్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సరైన అవగాహన, వైద్యంతో పార్కిన్సన్స్(వణుకుడు)తో బాధపడుతున్న వారు సాధారణ జీవితం గడపొచ్చని డాక్టర్ రాజేష్ అన్నారు. ప్రపంచ పార్కిన్సన్స్ దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ సిటీ న్యూరో ఆస్పత్రిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వ్యాధితో బాధపడుతున్న వారు సరైన మందులు వాడటంతో పాటు చిన్న చిన్న వ్యాయామాలు యోగా, డ్యాన్స్, ఫిజియోథెరపీ, పెయింటింగ్స్ వంటి వాటిని చేయటంతో చాలా వరకు మెరుగైన జీవితం గడిపేందుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో పార్కిన్సన్స్ బాధితులు అధునాతన సర్జరీలు చేయించుకునేందుకు విదేశాలు వెళ్లేవారని, ప్రస్తుతం ప్రపంచ స్థాయి అధునాతన టెక్నాలజీ వైద్యం హైదరాబాద్‌లో అందుతుందని అన్నారు. జన్యుపరమైన సమస్యలతో పాటు పలు రకాల సమస్యల వల్ల ఈ వ్యాధికి గురవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, అందుకు తగ్గట్టు వారికి వైద్య సదుపాయాలు కూడా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా వ్యాధితో బాధపడుతున్న వారికి యోగాలో శిక్షణ ఇచ్చారు. యోగాతో ఎంతో ఉపశమనం పొందవచ్చని తెలిపారు. పార్కిన్సన్స్ వచ్చిన వారిని చులకన భావంతో చూడవద్దని, వారిలో మనోధైర్యం సాధారణ జీవితం గడిపేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు రుక్మిణి, రాజేష్, ప్రసాద్, సాయి దీపక్, శృతి, స్పీచ్‌థెరపిస్ట్ పుష్పవల్లి, యోగా టీచర్ శ్రీదేవి పాల్గొన్నారు.



దేవేందర్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సునీతారెడ్డి

సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిద్దాం

గాజులరామారం, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కానుకగా ఇద్దామని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డితో కలిసి మేడ్చల్, మల్కాజ్‌గిరి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలియాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, రఫీయాబేగం, కొలన్ రాజశేఖర్‌రెడ్డి, అరిజే జేమ్స్, శ్రావణ్, సంజీవరెడ్డి, లాయక్, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



హత్యకు గురైన సుజాత

సంఘటనాస్థలాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ శ్రీనివాస్‌రావు, ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్

మహిళపై అత్యాచారం.. ఆపై హత్య

కూకట్‌పల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): గుర్తుతెలియని దుండగులు ఓ మహిళపై అత్యాచారం చేసి ఆపై హత్య చేశారు. ఈ సంఘటన కూకట్‌పల్లిలో చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. మూసాపేట వాసి సుజాత(42) దినసరి కూలీ. ఈమె రాత్రి వేళల్లో మద్యం తాగి రోడ్లపై తిరుగుతుంటుంది. ఇదిలా ఉంటే ఆదివారం తెల్లవారుజామున కూకట్‌పల్లి వైజంక్షన్ వద్ద ఉన్న సుజాతపై గుర్తు తెలియని వ్యక్తులు అత్యాచారం చేసి హత్య చేశారు. మహిళ మృతదేహం గురించిన సమాచారం అందుకొన్న కూకట్‌పల్లి పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. మృతురాలి ఒంటిపై దుస్తులు లేకపోవడం, శరీరంపై గాయాలున్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకున్నారు. మృతురాలు మూసాపేటకు చెందిన సుజాతగా గుర్తించారు. సీసీటీవీ ఫుటేజీలు పరిశీలించిన పోలీసులు ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు సుజాతను బలవంతంగా భవనం సెల్లార్‌లోకి తీసుకెళ్లడం గుర్తించారు. సీసీ ఫుటేజీ ఆధారంగా నిందితులను గుర్తించడం, ఆధారాలను సేకరించడంలో పోలీసులు నిమగ్నమయ్యారు. హత్యాచారం చేసిన నిందితులను అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించామని ఏసీపీ తెలిపారు.

సీఎం ఆలోచించకుండా హామీలిచ్చారు: ఈటల



సమావేశంలో ఈటల రాజేందర్

జీడిమెట్ల, ఏప్రిల్ 21(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలేకుండా ప్రజలకు హామీలు ఇచ్చారని మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ సుచిత్రలోని అంబర్‌పేట కౌంటీలోని నాయకులతో ఆత్మీయ సమ్మేళనంలో ఈటల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ కోసం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అయోధ్య రామమందిరాన్ని నిర్మించారు. ప్రతిపక్షాలు మోదీ పేరు చెప్పుకొని ప్రజలను ఓట్లు అడుగుతున్నారు అంటున్నారు. గతంలో కాంగ్రెస్ పాలనకు ప్రస్తుతం మోదీ పాలకు పొంతనలేదని, మీ కాలంలో రైల్వేస్టేషన్‌లు అభివృద్ధి జరగ లేదని తెలిపారు. మల్కాజ్ గిరి అభివృద్ధి ఒక్క బీజేపీతోనే సాధ్యమని, దేశం ప్రశాతంగా ఉండాలంటే మళ్లీ మోదీయే ప్రధాని అవ్వాలని పిలుపునిచ్చారు.

అల్లాపూర్‌లో ఈటల కోడలి ప్రచారం

కేపీహెచ్‌బి కాలనీ: ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని ఆయన కోడలు క్షమిత ఆదివారం ప్రచారం నిర్వహించారు. బీజేపీ సీనియర్ నాయకులు పులిగోల్ల శ్రీనివాస్, శ్రీలక్ష్మి ఆమెకు స్వాగతం పలుకగా, అల్లాపూర్ డివిజన్ శివాజీనగర్‌లో క్షమిత ఇంటింటికి తిరుగుతూ బీజేపీనే కేంద్రంలో మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయనుందన్నారు. కార్యక్రమంలో నార్లపురం శ్రీనివాస్, సుదర్శన్ ముదిరాజ్, దామోదర్ నేత, సాయిచంద్, మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ రోడ్ షోను విజయవంతం చేయాలి

కూకట్‌పల్లి: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 22న కూకట్‌పల్లి నియోజకవర్గంలో నిర్వహించనున్న బీజేపీ రోడ్ షోను విజయవంతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావు కోరారు. యంజాల పద్మయ్య, శ్రీకర్‌రావు, కొడిచెర్ల మహేందర్, ప్రీతమ్‌రెడ్డి, వినోద్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

చందానగర్‌లో విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్‌షో

చందానగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): చందానగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రవికుమార్ యాదవ్‌తో కలిసి చేవెళ్ల పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి రోడ్డుషో ఆదివారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ తనను ఆశీర్వదించాలని విశ్వేశ్వర్‌రెడ్డి కోరారు.

బీజేపీ వినూత్నరీతిలో ప్రచారం

గచ్చిబౌలి: బొటానికల్ గార్డెన్ లో బీజేపీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వరరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్‌యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం ఉదయం బొటానికల్ గార్డెన్‌లో వినూతన్న రీతిలో ప్రచారం నిర్వహించారు. వాకర్స్‌తో కలిసి వాకింగ్ చేస్తూ, చిన్నారులతో కరాటే చేస్తూ, యోగాసనాలు వేస్తూ ముచ్చటించారు.



చందానగర్‌లో రోడ్డుషోలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్

నగర వాసులంతా బీజేపీ వెంటే

మియాపూర్: హైదరాబాద్ నగర ప్రజలంతా బీజేపీతోనే ఉన్నారని, మూడోసారి మోదీ ప్రధాన మంత్రి ఖావడం ఖాయమని కొండా విశ్వేశ్వరరెడ్డి సతీమణి సంగీతారెడ్డి అన్నారు. ఆదివారం ఆమె పార్టీ నాయకులతో కలిసి మియాపూర్ రామ్‌నరేష్ నగర్, మయూరినగర్ మీనాక్షి స్కైలాంచ్, ఆదిత్య సన్‌షైన్, అపర్ణ సరోవర్‌లో తన భర్త విశ్వేశ్వర్‌రెడ్డి తరుపున ప్రచారం చేశారు.

రేపు హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ

బర్కత్‌పుర, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ ఈ నెల 23న నిర్వహిస్తున్నామని బజరంగ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఆర్. లక్ష్మణ్‌రావు తెలిపారు. ఆదివారం కాచిగూడలో బజరంగ్ సేన రాష్ట్ర కార్యాలయంలో బైక్ ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కోఠిలో శ్రీహనుమాన్ వ్యాయామశాల నుంచి తాడ్‌బండ్ హనుమాన్ మందిరం వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందన్నారు. మంగళవారం ఉదయం 9 గంటలకు బైక్‌ర్యాలీ ప్రారంభమవుతుందని దాదాపు వెయ్యి మంది కార్యకర్తలు ర్యాలీలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో బజరంగ్ సేన సలహాదారుడు వినయ్‌తివారి, సంయుక్త కార్యదర్శి సునీల్ అగర్వాల్, మనోజ్, అభియాన్, రవి, రామేశ్వర్, వీరేందర్ పాల్గొన్నారు.



బోయినపల్లి నేతాజీనగర్‌లో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి, శ్రీగణేష్, వెన్నెల, మర్రి అమరేందర్‌రెడ్డి తదితరులు

- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి



నియామక పత్రాన్ని శ్రీకాంత్‌కు అందజేస్తున్న సంఘం ప్రతినిధులు

ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం కార్యదర్శిగా శ్రీకాంత్

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ సంయుక్త కార్యదర్శిగా తుకారాంగేట్‌కు చెందిన బి శ్రీకాంత్‌కు ఆ సంఘం జాతీయ కో-ఆర్డినేటర్ వరుణ్ కుమార్, అధ్యక్షుడు నాగరాజ్, రాష్ట్ర అధ్యక్షుడు వినయ్ కుమార్‌లు అందజేశారు. శ్రీకాంత్ ఆదివారం తుకారాంగేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ అంబేడ్కర్ ఆశయ సాధనల కోసం శ్రమించి పనిచేస్తానన్నారు. తనకు ఈ బాధ్యత అప్పగించిన సంఘం పెద్దలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

భవనంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): భవనంపైన పనిచేస్తూ అదుపుతప్పి కిందపడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం జిల్లాకు చెందిన దిల్లేశ్వర్ అలియాస్ కాళిదాసు రహ్మత్‌నగర్‌లో నివాసం ఉంటూ కూలీ పని చేసేవాడు. ఇతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఆదివారం ఉదయం సంజయ్‌నగర్ బస్తీలోని రాజస్థాన్ ప్రాంతానికి చెందిన రాజబాబు ఇంటివద్ద పని ఉండటంతో ఉదయమే పనికి వెళ్లాడు. ఆ భవనం నాల్గవ అంతస్తులో పనిచేస్తుండగా ఉదయం 8.30 గంటల ప్రాంతంలో అదుపు తప్పి పైనుంచి కిందపడ్డాడు. మధ్యలో ఉన్న విద్యుత్ తీగలపై నుంచి రోడ్డు మీద పడటంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

విడాకులిచ్చి .. కాపురానికి రమ్మని బెదిరిస్తున్నాడు

యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పెళ్లి చేసుకుని రెండేళ్లలోనే విడాకులు తీసుకుని, తర్వాత కాపురానికి రమ్మని వేధించటమే కాకుండా యాసిడ్ పోస్తానని బెదిరించిన ప్రబుద్ధుడిపై మధురానగర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఎల్లారెడ్డిగూడ సంజయ్‌గాంధీ నగర్‌కు చెందిన వి.దుర్గకు అదే ప్రాంతానికి చెందిన వై.శివకుమార్‌తో 2019 నవంబరులో వివాహం జరిగింది. పెళ్లి అయిన కొద్ది కాలం నుంచి అత్తమామలు, భర్త వేధింపులకు గురిచేయటంతో వీరు 2021లో కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నారు. సంవత్సరం తరువాత దుర్గను కాపురానికి రమ్మని వేధిస్తున్నాడు. ఆమె ఒప్పుకోకపోవటంతో చంపేస్తానని బెదిరిస్తున్నాడు. ఈనెల 20వ తేదీ అర్ధరాత్రి 2 గంటల సమయంలో యాసిడ్ బాటిల్‌తో వచ్చి తలుపు కొట్టాడు. తలుపు తీసిన తరువాత దుర్గను రమ్మని పిలిచాడు. అర్ధరాత్రి మేము పంపము అని మామ అడ్డు చెప్పటంతో ఆగ్రహించి యాసిడ్ పోసి చంపుతానని బెదిరించి యాసిడ్ పోయటానికి సిద్ధమయ్యాడు. ఇంతలో వారి బంధువు ప్రవీణ్ వచ్చి యాసిడ్ బాటిల్ తీసుకుని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రైల్వే ఈ టికెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

20 టికెట్లు, రూ.15,326 నగదు స్వాధీనం

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : భరత్‌నగర్ రైల్వేస్టేషన్ వద్ద అనధికారంగా ఈ టికెట్లను విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 20 టికెట్లు, రూ.15,326 నగదు స్వాధీనం చేసుకున్నట్టు భరత్‌నగర్ స్టేషన్ ఆర్పీఎఫ్ ఎస్సై బాలాజీ తెలిపారు. రైల్వేస్టేషన్లలో అనధికారంగా ఈ టికెట్లను విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ ఆదేశాలతో భరత్‌నగర్ స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. కొందరు అనధికారంగా ఈ టికెట్లను అధిక ధరకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని, ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల వద్ద ఈ టికెట్లను కొనుగోలు చేస్తే నేరంగా పరిగణిస్తామన్నారు. టికెట్లు రిజర్వేషన్ కౌంటర్‌లో తీసుకోవాలని, లేదంటే ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది భరత్‌నగర్, లింగంపల్లి స్టేషన్లలో 123 ఈ టికెట్లను, రూ.2,48లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.



రైలులో పట్టుబడ్డ మద్యం బాటిళ్లను చూపిస్తున్న పోలీసులు

రైళ్లలో మద్యం రవాణా చేస్తే కఠినచర్యలు

రైల్వే సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : రైళ్లలో మద్యం బాటిళ్లను రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని దక్షిణమధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ డెబస్మితి బెనర్జీ హెచ్చరించారు. ఆదివారం సికింద్రాబాద్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం సికింద్రాబాద్ స్టేషన్‌లో ఆర్పీఎఫ్, జీఆర్పీ పోలీసులు తనిఖీలు చేపట్టి ఓ వ్యక్తి వద్ద రెండు బ్యాగుల్లో ఉన్న 20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది ఇప్పటివరకు తనిఖీల్లో రూ.27.7 కోట్ల విలువైన వస్తువులు, గంజాయి, మద్యం బాటిళ్లు పట్టుకున్నామని తెలిపారు. సమావేశంలో సికింద్రాబాద్ జీఆర్పీ సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదు

● కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగేందర్



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్

బౌద్ధనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ నియోజకవర్గంలో కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏమీలేదని కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. నామాలగుండు సెవెన్‌హిల్స్ కన్వెన్షన్‌లో జరిగిన ఎన్ఎస్‌యూఐ సమావేశంలో ఆయనతో పాటు రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం యువత కష్టపడి పనిచేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతోమంది యువకులకు కొలువులు ఇచ్చారన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. కేంద్రమంత్రి, సికింద్రాబాద్ బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేయటంలో విఫలమయ్యారన్నారు. బీజేపీ మాటలను ప్రజలు నమ్మొవద్దని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారాల కోసం పాటుపడతామన్నారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మాట్లాడుతూ సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్‌ను గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. నాగేందర్ గెలిస్తే వచ్చే కార్పొరేటర్ ఎన్నికల్లో ఎన్ఎస్‌యూఐ నాయకులకు అధిక సీట్లు ఇప్పిస్తాడన్నారు. మతాల పేరిట బీజేపీ చిచ్చుపెడుతుందని, ప్రజలు బీజేపీని నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే యువకులకు లక్షల్లో ఉద్యోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యనేతలు విజయారెడ్డి, కోట నీలిమ, సృజన్, నవీన్, స్వామి, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలే కొండంత అండ

● మైనంపల్లి హనుమంతరావు

మారేడుపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్‌గుప్తా అతని అనుచరులు రవి, మధు ముదిరాజ్, సాహిల్ సింగ్, వర్షిత్ సింగ్, చిట్టి, రాజు, మహేష్, వినోద్, సోను పలువురు కాంగ్రెస్ పార్టీ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్ అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఓల్డ్ వాసవినగర్ కాలనీలోని తెలుకుంట సతీష్‌గుప్త నివాసానికి వారు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సతీష్ గుప్తకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకు ముందు రెజిమెంటల్ బజార్‌కు చెందిన స్థానికంగా వివిధ పార్టీలలో ఉన్న పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తెలుకుంట సతీష్ గుప్తా పలు పర్యాయాలుగా ఓల్డ్ వాసవినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా కాలనీవాసులకు సేవలందించారని, ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలో అతను చేరడం పట్ల అభినందిస్తూ.. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ అతనికి మంచి భవిష్యత్‌ను కల్పిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జంపన ప్రతాప్, రంగారవిందర్ గుప్తా, అల్లాడి గౌరీశంకర్, నందికంటి రవి, బాబు పాల్గొన్నారు.



తెలుకుంట సతీష్ గుప్తాకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మైనంపల్లి హనుమంతరావు, అభ్యర్థి శ్రీగణేష్



రసూల్‌పురాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎన్.శ్రీగణేష్

- సికింద్రాబాద్, ఆంధ్రజ్యోతి

గెలిపిస్తే అభివృద్ధి చేస్తా

మేడ్చల్ టౌన్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో తనను గెలుపిస్తే మేడ్చల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మల్కాజ్‌గిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి వజ్రేష్ యాదవ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు సాయిపేట శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

సునీతారెడ్డికి మద్దతుగా ప్రచారం

కుషాయిగూడ, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): పట్నం సునీతామహేందర్ రెడ్డి గెలుపు కోసం కార్పొరేటర్ బొంతు శ్రీదేవి ఆధ్వర్యంలో ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. భరత్‌నగర్, పుక్కుట్‌నగర్‌లలో పర్యటించి కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ నాయకులు సీతారాంరెడ్డి, యాదగిరి, పోచయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లిదండ్రుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా

● వంశాతిలక్



తల్లిదండ్రుల సమాధులకు పూజలు చేస్తున్న వంశాతిలక్

తిరుమలగిరి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): క్రమశిక్షణతో మంచి ప్రవర్తనతో రాజకీయాల్లో విలువలు పాటిస్తూ, ఉన్నతమైన పదవులు అలంకరించిన తన తల్లి సదాలక్ష్మి, తండ్రి నారాయణను స్ఫూర్తిగా, ఆదర్శంగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసేవ చేసేందుకు సన్నద్ధం అయ్యానని, కంటోన్మెంట్ ప్రజలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి దీవించాలని కంటోన్మెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి వంశాతిలక్ అన్నారు. ఆదివారం బొల్లారంలోని వంశాతిలక్ తల్లిదండ్రుల సమాధుల వద్ద పూజలు చేసి దీవెనలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో వంశా తిలక్ మాట్లాడుతూ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంలో తాను పుట్టానని, తన తల్లిదండ్రులకు మంచి పేరు ఉన్నదని, డిప్యూటీ స్పీకర్‌గా, సంక్షేమ శాఖ మంత్రిగా సదాలక్ష్మి పనిచేశారని ఆమెకి తెలంగాణ రాజకీయాల్లో మంచి పేరు ప్రతిష్ఠలు ఉన్నాయని ఆయన గుర్తుచేసుకున్నారు. తన తల్లిని ఆశీర్వదించినట్టే కంటోన్మెంట్ ప్రజలు తనను దీవించాలని, నిత్యం అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తానని ఆయన అన్నారు. విద్యార్థి కుడైన తాను రాజకీయాల్లోకి వచ్చానని, స్వతహాగా బొల్లారం నియోజకవర్గంలో తమ కుటుంబానికి ఎనలేని అనుబంధం ఉందని ఆయన అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రజాసమస్యలు, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తెలుసునని, దశలవారీగా పూర్తిచేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. తల్లిదండ్రుల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఆమె జ్ఞాపకాలను స్మరించుకున్నారు. కళాకారులు పాటల రూపంలో ఆమె జ్ఞాపకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ నాయకులు అజిత్ కల్యాణ్, శ్రీకిషన్‌లతో పాటు కంటోన్మెంట్ నాయకులు పాల్గొన్నారు.

మూడోసారి కూడా ప్రధానిగా మోదీ

● కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కిషన్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మణ్

రాంగోపాల్‌పేట్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ మూడవసారి కూడా అధికారంలోకి రానున్నదని, తిరిగి నరేంద్ర మోదీనే ప్రధాని కానున్నారని కేంద్రమంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి గంగాపురం కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఓ హోటల్‌లో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్వర్యంలో బీజేపీ నాయకులు మల్క కొమరయ్య ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరయిన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.... అధికారంలో ఉంటేనే కొన్ని నిర్ణయాలు తీసుకుని సమస్యలను పరిష్కరించవచ్చని, ఆ కోవలోనే ఎప్పుడో బాబర్ కాలంలో కూల్చిన అయోధ్యలోని జన్మభూమిలోని రామాలయమని, అలాంటి రామాలయం నిర్మాణాన్ని శాతిభద్రతల నడుమ నిర్మాణం, ఆర్టికల్ 370 రద్దు అని వివరించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి వంద సంవత్సరాలు పూర్తిచేసుకునే 2047 వరకు భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే బీజేపీ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఎంపీ, బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చీర శ్రీకాంత్, కార్పొరేటర్లు చీర సుచిత్ర, కొంతం దీపిక, బీజేపీ సీనియర్ నాయకులు పీఎల్ శ్రీనివాస్, కాపు నాయకులు శ్రీపతి సతీష్, ఆలుగడ్డ శ్రీనివాస్, కాపు సంఘం సికింద్రాబాద్ శాఖ అధ్యక్షుడు కిషన్‌లతో పాటు పలువురు కాపునాయకులు పాల్గొన్నారు.

నామపు పోటీలో ప్రత్యర్థులిద్దరూ

బౌద్ధనగర్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): ప్రత్యర్థులిద్దరూ సిట్టింగ్ ఎమ్మెల్యేలని, వారు ఓడిపోయినా నష్టపోయేది ఏమిలేదని, అందుకే వారు నామమాత్రంగా పోటీలో ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం సాయంత్రం వారాసిగూడ చౌరస్తాలో ఓ భవనంలో ఏర్పాటుచేసిన సికింద్రాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ మంచిమెజార్టీతో గెలుస్తుందని నరేంద్రమోదీ మూడోసారి ప్రధానమంత్రి కాబోతున్నారన్నారు. సికింద్రాబాద్‌లోనే కాదు దేశవ్యాప్తంగా బీజేపీకి సానుకూలంగా ఉందన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి పోటీచేస్తున్న బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులిద్దరూ ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారని, ఈ ఎన్నికల్లో వారు ఓడిపోయిన మరల ఎమ్మెల్యేలుగా కొనసాగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు పి.రవిప్రసాద్‌గౌడ్, కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి పాల్గొన్నారు.



వాకర్స్‌తో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

పదవుల కోసం వెంపర్లాడేవాడిని కాను

● వాకర్స్ సమావేశంలో ఈటల రాజేందర్

తిరుమలగిరి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : బొల్లారం పార్కులో ఆదివారం మల్కాజిగిరి పార్లమెంటు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ క్రికెట్ ఆడి సందడి చేశారు. మార్నింగ్ వాకర్స్‌తో సమావేశం అయి తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 32సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నివాసం ఉన్నాను. తెలంగాణ ఉద్యమం నుంచి కళ్ళముందు ఎదిగా అని స్థానికులకు వివరించారు. నేను పదవుల కోసం వెంపర్లాడేవాడిని కాదు, సమాజహితం కోసం పనిచేసేవాడిని అన్నారు. ఉద్యమకారుడిగా తెలంగాణ కోసం పోరాడానన్నారు. ఆర్థిక, ఆరోగ్య శాఖల మంత్రిగా పనిచేశానని, ఈసారి దేశవ్యాప్తంగా మోదీకి పాజిటివ్ ఓటు పడనుంది అన్నారు. 365 రోజులు యువకునిగా మోదీ పనిచేస్తున్నారని తెలిపారు. మోదీ భారతదేశ కీర్తిప్రతిష్ఠలు పెంచారన్నారు. అమెరికా సెనేటర్లు లేచి చప్పట్లు కొట్టే స్థాయికి దేశ ప్రగతి ఎదిగింది అన్నారు. మోదీ హయాంలో బాంబుల మోతలు లేవు. టెర్రరిస్టుల పట్ల సింహస్వప్నంగా మారారు, ఉగ్రవాదులను ఎలిమినేట్ చేస్తున్నారు అని కొనియాడారు. కార్యక్రమంలో బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యుడు జేవీ నర్సింగరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధనంజయచారి, వార్డ్-8 బీజేపీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ ముదిరాజ్, సీనియర్ నాయకుడు జైనపల్లి శ్రీకాంత్, జగన్‌చారి పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో నివేదిత

కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరు

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

రెజిమెంటల్‌బజార్, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరని కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత అన్నారు. ఆదివారం మోండా డివిజన్‌లోని శివాజీనగర్, కుమ్మరిగూడ, చాపలబాయి ప్రాంతాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తు ప్రచారం చేశారు. ఐదుసార్లు తన తండ్రి సాయన్నను, ఒకసారి చెల్లెలు లాస్యనందితను ఆశీర్వదించి గెలిపించినట్లు ఆడబిడ్డగా తనను కూడా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, తన తండ్రి పేరును నిలబెడుతానని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కూమార్తె మౌనికారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఆకుల రూప, బీఆర్ఎస్ నాయకులు దాసరి కర్ణకుమార్, ఆకుల హరికృష్ణ, సుజన్, రామారావు, గౌరీశంకర్, నారాయణ, అనిత, సువర్ణ, మాధురి, భవాని తదితరులు పాల్గొన్నారు.



తాడ్‌బండ్ ఆలయం వద్ద భక్తులను ఆకర్షిస్తున్న విద్యుత్‌దీపాలు

వైభవంగా తాడ్‌బండ్ హనుమత్ విజయోత్సవాలు

బోయినపల్లి, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి): నగరంలో ప్రసిద్ధిచెందిన సికింద్రాబాద్ తాడ్‌బండ్ వీరాంజనేయస్వామి ఆలయంలో మహాకుంభాభిషేక ప్రవక్త హనుమత్ విజయోత్సవాలు కన్నులపండువగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మహాకుంభాభిషేకం నూతన ధ్వజప్రతిష్ఠ నూతన ఉత్సవ విగ్రహమూర్తుల పూజలు ఎంతో వైభోవంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం నూతన ధ్వజ స్థంభం వాహన ప్రతిష్ఠ మహాపూర్ణాహూతి, గర్భాలయ విమాన గోపురంనకు మహాకుంభాభిషేకం మహాహారతి అట్టహాసంగా నిర్వహించారు. సాయంత్రం ఆరుగంటలకు పల్లకీసేవను కన్నులపండువగా నిర్వహించారు. సోమవారం సువర్చల వీరాంజనేయస్వామి వారి శాంతి కల్యాణ మహోత్సవ నీరాజనం, మంత్ర పుష్పం, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. మంగళవారం హనుమజ్జయంతి పురస్కరించుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంగళవారం హనుమత్ విజయోత్సవం విశ్వరూప దర్శనముంటుందని, బుధవారం ఈ ఉత్సవాలు ముగిస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి అంబుజ తెలిపారు.

కిషన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం

● ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి

అడ్డగుట్ట, ఏప్రిల్ 21 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ ఎంపీ బీజేపీ అభ్యర్థి కిషన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్రా బిక్షపతి అన్నారు. ఆదివారం అడ్డగుట్ట డివిజన్‌లో కిషన్‌రెడ్డికి మద్దతుగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల అనుబంధ సంఘాల సభ్యులు డప్పులు వాయిస్తూ ప్రచారం చేశారు. అడ్డగుట్ట ఆజాద్ చంద్రశేఖర్‌నగర్ బస్తీలోని శ్రీరాములవారి ఆలయం నుంచి అడ్డగుట్ట తుకారాంగేట్ పరిసర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాల ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించే బాధ్యత మనం తీసుకోవాలన్నారు. ఎంఎస్పీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాట్లాడుతూ మాదిగలకు అండగా నిలబడడం మాదిగ ఉపకులాల బాధ్యతగా గుర్తుంచుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల అధికారంలో ఉండి మాదిగలకు మోసం చేసి మళ్లీ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే నైతిక హక్కులేదన్నారు. ప్రచారంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్, ఎంఎస్పీ హైదరాబాద్ జిల్లా ప్రచార కార్యదర్శి చెండేటి వేణుగోపాల్, ఎంఎంఎస్ నాయకురాలు సూరారం సుజాత, మహేందర్, తుమ్మల శివప్రసాద్, బలుగుల మహేష్, దుకాణ సాయి, సామ్యుల్, నర్సింహ, రాజు, ప్రకాశ్, శ్రీకాంత్, ఈశ్వర్, రజినీ, యాతయా, శేఖర్ పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డికి మద్దతుగా అడ్డగుట్టలో డప్పులతో ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

రెజిమెంటల్‌బజార్ : సికింద్రాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కిషన్ రెడ్డికి ఓటువేసి గెలిపించాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక ప్రచారం చేశారు. ఆదివారం ఆదయ్యనగర్‌లో ఇంటింటికీ తిరుగుతూ బొట్టు పెట్టి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బౌద్ధనగర్ : సికింద్రాబాద్ పార్లమెంట్‌లో బీజేపీని గెలిపించాలని ఆపార్టీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి అన్నారు. ఆదివారం బౌద్ధనగర్ డివిజన్ ఇన్‌చార్జి రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వారాసిగూడలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వారాసిగూడలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికీ, షాపులకు వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి బీజేపీ చేసిన అభివృద్ధిని వారికి వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని మూడోసారి ప్రధానమంత్రిని చేయాలని, సికింద్రాబాద్ పార్లమెంట్‌లో కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కన్వీనర్ కందాడి నాగేశ్వరరెడ్డి, కనకట్ల హరి, నాయకులు హన్మంత్‌ముదిరాజ్, దేశబోయిన రఘు, సత్యనారాయణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మహిళకు బొట్టు పెడుతున్న కార్పొరేటర్ కొంతం దీపిక



కిషన్‌రెడ్డికి ఓటు వేయాలని ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ



వారాసిగూడలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ ప్రధానకార్యదర్శి మేకల సారంగపాణి తదితరులు